# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 65   గుంటూరు, శనివారం 15- 11 - 2025   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## బిహార్ విజయం..

### ఆల్ టైమ్ రికార్డ్: ప్రధాని మోదీ..




**న్యూఢిల్లీ: నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** :ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజామోదం ఉండటం వల్లే బిహార్‌లో ఘనవిజయం సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో ఎన్డీయే సర్కార్ అఖండ విజయం సాధించడంతో ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాల యంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మాట్లా డారు. ఈ సందర్భంగా ప్రధానికి పార్టీ కార్యా లయం వద్ద ఘనస్వాగతం లభించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు గానూ ఎన్డీయే సుమారు 202 సీట్లు కైవసం చేసుకోగా.. తేజస్వి సారథ్యంలోని మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లతో ఘోర వైఫల్యాన్ని చవి చూసింది.కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదుబిహార్ ప్రజలు ఎన్డీయేకు చారిత్రక తీర్పు ఇచ్చారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని విపక్ష కూటమికి చురకలు అంటించారు. భవిష్యత్తులో అసాధారణమైన అభివృద్ధిని రాష్ట్రం చూడనుందని భరోసా ఇచ్చారు. ఎన్డీయేకు 2010 తర్వాత అసాధారణమైన తీర్పును ఈరోజు ప్రజలు ఇచ్చారని, ఎన్డీయేలోని అన్ని పార్టీల తరఫున తాను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. బిహార్‌లోని కొన్ని పార్టీలు బుజ్జగింపు రాజకీయాల కోసం మహిళలు, యూత్ (%వై%)ను వాడుకునే వారని, అయితే ఈ ఫార్ములా ఇప్పుడు బెడిసికొట్టిందని అన్నారు.దేశంలో యువ జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో బిహార్ ఒకటని, ఇందులో అన్ని కులాలు, మతాలకు చెందిన వారున్నారని మోదీ చెప్పుకొచ్చారు. వారి కోరికలు, ఆకాంక్షలు, కలలకు గతంలోని జంగిల్‌రాజ్ సర్కార్ గండికొట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలు బిహార్ అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు. తన ప్రచారంలో రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనాలని తాను విజ్ఞప్తి చేశానని, అందుకు తగినట్టుగానే అన్ని రికార్డులను ఓటర్లు బ్రేక్ చేశారని ప్రశంసించారు. గౌరవప్రదమైన బీహార్‌కే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

## ఏపీలో భారీగా పెట్టుబడులు...

# లక్షల్లో ఉద్యోగాలు



**అమరావతి, నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు సత్ఫలితాలను ఇస్తోంది. విశాఖపట్నం వేదికగా భాగస్వామ్య సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. నవంబర్ 14, 15వ తేదీలలో రెండు రోజులపాటు ఈ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అలాగే పలువురు వ్యాపారవేత్తలు కూడా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ.. పలు సంస్థలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటోంది. ఈ క్రమంలోనే తొలిరోజైన శుక్రవారం ఏపీ ప్రభుత్వం భారీ సంఖ్యలో ఒప్పందాలు చేసుకుంది. 40 సంస్థలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఏపీకి రూ. 3,49,476 కోట్ల పెట్టుబడులను రాబట్టడమే ధ్యేయంగా ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా 4,15,890 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అధికారులు చెప్తున్నారు.

మరోవైపు సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందే ఏపీ ప్రభుత్వం పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. గురువారం ఒక్క రోజే 35 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. రూ. 3,65,304 కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటి ద్వారా 1,26,471 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. శుక్రవారం 40 సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ రెండు రోజుల్లోనే ఏపీ ప్రభుత్వం 75 ఎంవోయూలు కుదుర్చుకుంది. వీటి ద్వారా రూ. 7,14,780 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే 5,42,361 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

మరోవైపు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తోంది. భూములు, కరెంట్ వంటి విషయాల్లో రాయితీలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తామని సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకటించారు.

ఈ ప్రోత్సాహకాలకు సావరిన్ గ్యారంటీ కూడా ఇస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే ఏపీకి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు తెచ్చామని చంద్రబాబు అన్నారు. వీటి ద్వారా 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రంగాల వారీగా క్లస్టర్లు ఏర్పాటుచేసి.. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## ఎన్నికల ఫలితాలపై పవన్ రియాక్షన్..



**అమరావతి, నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోదీకి పవన్ కల్యాణ్

2 లో

## విశాఖను డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేసిన లోకేశ్


2 లో

**అమరావతి, నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం కేంద్రంగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. వ్యాక్సిన్ల తయారీ నుంచి అత్యాధునిక రక్షణ పరికరాలు, పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్ల వరకు కీలక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఉందని, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేశామని మంత్రి లోకేశ్ కంపెనీలకు భరోసా ఇచ్చారు. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషించిన 'కోవాక్సిన్' సృష్టికర్త, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన భారత్ బయోటెక్ సంస్థను ఏపీకి మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్రా ఎల్లా, చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రేచస్ ఎల్లాతో ఆయన సమావేశమయ్యారు. రోటావాక్, టైఫ్‌బార్

## ఏపీలో వారందరికీ,,,

### మూడు నెలల్లో కొత్తగా పింఛన్లు

**అమరావతి, నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యార్థులు, రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ఇలా ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు పథకాలు అమలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల కింద వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడేవారికి ప్రభుత్వం పింఛన్లు అందిస్తోంది. కేటగిరీల వారీగా ఈ పింఛన్లు నెలకు రూ. 4 వేల నుంచి రూ. 15 వేల వరకూ ఉన్నాయి. అయితే ఏపీలో పింఛన్లకు సంబంధించి ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కీలక వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాలతో పాటుగా, టీడీపీ పట్టణ పార్టీ

2 లో

## పదవులు, అధికారం శాశ్వతం కాదు

### -స్పీకర్ అయ్యన్న



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చురకలు అంటించారు. ఆక్రమించిన స్థలాల్లో

2 లో

## విశాఖను డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేసిన లోకేశ్

టీసీవీ వంటి అనేక వ్యాక్సిన్లను తయారుచేసి 80 దేశాలకు ఎగుమతి చేస్తున్న భారత్ బయోటెక్, రాష్ట్రంలో తమ తయారీ యూనిట్‌ను నెలకొల్పాలని లోకేశ్ కోరారు. రూ.3 వేల కోట్ల వార్షికాదాయంతో దేశంలోని టాప్-3 వ్యాక్సిన్ తయారీ సంస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ బయోటెక్ రాకతో రాష్ట్ర ఫార్మా రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మలేరియా, చికెన్‌గున్యా, జికా వంటి వ్యాధులకు వ్యాక్సిన్ల రూపకల్పనపై పరిశోధనలు చేస్తున్నామని రేచస్ ఎల్లా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తామని వారు హామీ ఇచ్చారు.మానవ రహిత సముద్ర వ్యవస్థలు, అటానమస్ వెసల్స్, డిఫెన్స్ సొల్యూషన్స్ తయారీలో ప్రత్యేక గుర్తింపు పొందిన సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. 1,057 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక మెరైన్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటుకు అన్ని రకాల అనుకూలతలు ఉన్నాయని ఆయన వివరించారు.సముద్ర భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామని, మెరైన్ రోబోటిక్స్‌లో తమకు అనేక పేటెంట్లు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, భారత్‌ను మెరైన్ రోబోటిక్స్‌లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఏఐ, ఐఓటీ వంటి నూతన టెక్నాలజీలపై దృష్టి సారించాలని వారికి లోకేశ్ సూచించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన 'వారీ' సంస్థ ప్రెసిడెంట్ అంకితా జోషి, సీఓఓ శ్యామ్ సుందర్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో 6 ఆపరేటింగ్ పోర్టులు, 6 విమానాశ్రయాలు, 5 వేల కిలోమీటర్లకు పైగా రైల్వే లైన్లతో బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన వివరించారు. గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌పై 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్న నేపథ్యంలో, నగరం ఒక డేటా సెంటర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్లు, బ్యాటరీ స్టోరేజి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం ద్వారా కేవలం 21 రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన వారీ ప్రతినిధులు, త్వరలోనే శుభవార్త చెబుతామని అన్నారు.ఇదే తరహాలో, ఎస్ఏఈఎల్ సంస్థ చైర్మన్ సుఖ్ భీర్ ఆహ్లాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఇప్పటికే రాయలసీమలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టిన ఎస్ఏఈఎల్, ఇప్పుడు డేటా సెంటర్ హబ్‌గా మారుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. వ్యవసాయ, మున్సిపల్ వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిలో తమకు నైపుణ్యం ఉందని, మౌలిక సదుపాయాల కల్పనలోనూ అపార అనుభవం ఉందని సుఖ్ భీర్ తెలిపారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఆయన కూడా సానుకూలంగా స్పందించారు

## ఎన్నికల ఫలితాలపై పవన్ రియాక్షన్..

మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.మరోవైపు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

## పదవులు, అధికారం శాశ్వతం కాదు: స్పీకర్ అయ్యన్న

లేఅవుట్స్ వేస్తుంటే ఏం చేస్తున్నారని మంత్రి అనగానిని స్పీకర్ ప్రశ్నించారు. స్టేజ్‌ల మీద ఉపన్యాసాలు ఇస్తే కుదరదని, నియంత్రణ ఉండాలన్నారు. పదవులు, అధికారం శాశ్వతం కాదన్నారు. కూటమి హయాంలో ఏం చేశామో అదే ముఖ్యమన్నారు. ఒకే ప్రభుత్వం కలకాలం ఉంటుందని అనుకోవద్దని, ఎన్టీఆర్, ఇందిరాగాంధీనే ఓడించిన ప్రజలు మన వాళ్లని పేర్కొన్నారు.

## శ్రీ సరస్వతి హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.!!



పెద్దవడుగూరు,( క్రైమ్ కౌంటర్ సి రాము రిపోర్టర్) అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల పరిధిలోని శ్రీ సరస్వతి హై స్కూల్ నందు శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ... పిల్లలను ఎంతగానో ప్రేమించే జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం భారతదేశంలో ఈ బాలాల దినోత్సవం జరుపుకుంటామని పేర్కొన్నారు. భారతదేశపు తొలి ప్రధాని అయిన జవహర్ లాల్ నెహ్రూ రాజకీయరంగంలో మాత్రవే కాకుండా రచయిత గాను, స్వాతంత్రోద్యమ నాయకుడిగానూ,పారిశ్రామిక రంగంలోనూ దేశానికి ఎంతోగానో సేవలను అందించారని మారుతి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్వో కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినయ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఏపీలో వారందరికీ,,,మూడు నెలల్లో కొత్తగా పింఛన్లు

అధ్యక్షులు, టీడీపీ అనుబంధ విభాగాలకు ఇటీవల నియామకాలు చేపట్టారు. కొత్తగా నియమితులైన వారితో శుక్రవారం రోజున ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీ ఆంజనేయులు, వర్ల రామయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయులు.. గత వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తల పింఛన్లు తొలగించారని ఆరోపించారు. అర్హులైన 3 లక్షల మంది టీడీపీ కార్యకర్తలకు పింఛన్లను తొలగించారని జీవీ ఆంజనేయులు ఆరోపించారు. వచ్చే మూడు నెలల్లో అలాం పింఛన్లు కోల్పోయిన టీడీపీ కార్యకర్తలు అందరికీ కచ్చితంగా పింఛన్లు ఇప్పిస్తానని జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. మరోవైపు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద ఏపీలో వివిధ వర్గాలకు ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్నారు. వృద్ధులు, వితంతువులకు ప్రతి నెలా నాలుగు వేల రూపాయలు చొప్పున పింఛన్లు అందిస్తున్నారు. అలాగే దివ్యాంగులకు రూ.6000 చొప్పున ప్రతి నెలా పింఛన్ అందిస్తున్నారు. పూర్తి వైకల్యంతో బాధపడేవారికి రూ.15000 చొప్పున పింఛన్ అందిస్తున్నారు.
ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, ట్రాన్స్ జెండర్లు ఇలా వివిధ వర్గాలకు ఏపీ ప్రభుత్వం పింఛన్లు అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై ఉండి.. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి.. అన్ని అర్హతలు కలిగిన వారికి పింఛన్లు అందిస్తున్నారు. మరోవైపు ఏపీలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తం పెంచిన సంగతి తెలిసిందే.

# విజయ్ త్రిపుర ల పెళ్లి రోజు అన్నదానం

బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 14. తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్తులు కొవ్వూరి వీర రాఘవ రెడ్డి (ఉల్లిపాయల రాఘవ )సరోజినీ ల కుమారుడు విజయ్ శంకర రెడ్డి త్రిపుర ల పెండ్లి రోజు సందర్బంగా ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.
విజయ్ అమెరికా లో ఉంటూ తన మాతృ భూమి పై మమకారం తో బలభద్రపురం లో నిరుపేదలకు ఆకలి తీర్చే కార్యక్రమం లు చేపడుతూ పేదలకు అండగా నిలుస్తున్నారు. కె అర్ కె ట్రస్ట్ ద్వారా సంవత్సరంలో పది రోజుల పాటు అన్నదానం చేసి అనేక మంది వృద్ధులుకు ఆకలి తీరుస్తూ విజయ్ అందరి మన్ననలు పొందారు. ట్రస్ట్ ఏర్పడినప్పటి నుండి విజయ్ తన వంతు సహకారం అందిస్తూ తమకు ఎంతో సాయం గా వుంటున్నారని చెపుతూ ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి విజయ్ త్రిపుర లకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా విజయ్ అమెరికా నుండి ఫోన్ లో మాట్లాడుతూ, పేదవాడి ఆకలి తీర్చడంలో తృప్తి ఉందని అందుకే ఆకలి తీర్చే విషయం లో సేవా కార్యక్రమంలు అందిస్తూ ఉన్న కె అర్ కె ట్రస్ట్ కు నావంతు సాయం అందిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ తండ్రి వీర రాఘవ రెడ్డి మాట్లాడుతూ కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ద్వారా జరిగే సేవా కార్యక్రమంలు వల్ల అనేక మంది నిరుపేదలు ఆకలి తీర్చుకొంటూ ఉన్నారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలకు ఎటువంటి సహాయం అవసరం ఐనా ముందు ఉంటామని వీర రాఘవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్య వర్గసభ్యులు విజయ్ త్రిపుర లకు పెండ్లి



రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని విజయ్ త్రిపుర లను ఆశీర్వదించారు.

# మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ





సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు ఇది మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మరియు నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్ నారాయణ గారు
దేశంలో క్రమశిక్షణ అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతం
ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదాం
స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి
అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ
100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు కల్పించారు
అమరావతి రాజధాని రావటంతో మన భూముల విలువలు పెరిగాయి
గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్థితి కూడా లేదు
దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది
ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం
చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం 2000 కలుపుకొని 7000 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది
గత ప్రభుత్వం 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చింది
ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసాము
గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికె పరిమితం చేశారు
అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాము
ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు తొలివిడతలో రూ.7 వేలు జమ.
కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడు
కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
జగన్ హయంలో రాక్షస అరాచక పాలన సాగింది
జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ కి బుద్ధి చెప్పిన సిగ్గు రాలేదు
కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ విషప్రచారాలు చేస్తున్నాడు
ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్వీట్స్ చాక్లెట్స్ అందించిన గంగారావు

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజా గంగారావు బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ చాక్లెట్స్ పంపిణీ చేశారు. సందర్భంగా గంగారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయంతో కంబాల ఆధ్వర్యంలో సంబరాలు





**గోకవరం నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** శుక్రవారం వెలువడిన బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంతో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎన్డీఏ కూటమికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ గురించి తప్పుగా మాట్లాడిన వారికి ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాధారణ పొందిన పార్టీగా బీజేపీ పార్టీ నించిందన్నారు. ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని, బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత దేశాన్ని ముక్కలు గా విడదీసి పరిపాలించాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆరోపించారు. ఈరోజు బీహార్ లో ఎన్డీఏ కూటమి భారీ విజయాన్ని ప్రతి ఒక్కరూ సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎండీ లే అవుట్ నుంచి దేవి చౌక్ మీదగా ప్రధాన సెంటర్లోని ఉన్న బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్పులు చేపట్టి, కేక్ కటింగ్ నిర్వహించి, వాహనదారులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, అచ్చరావు, నాగ రమేష్, మండే గౌతమ్, మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, నెల్లి శ్రీను, కేబుల్ రాజు, హర్ష, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# పరకామణి కేసులో ఫిర్యాది సతీష్ కుమార్ మరణం ముమ్మాటికి హత్యే.......

## ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట నవంబర్ 14 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** టిటిడి పరకామణి కేసు లో ప్రధాన కంప్లైంట్ దారుడు విజిలెన్స్ ఏవి ఏఎస్ఓ అధికారి సతీష్ కుమార్ ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆరోపించారు, ఈ సందర్భంగా జగ్గంపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంతకల్లు నుండి ఆయన ప్రయాణం చేస్తున్నాడు అని వారు అంటున్నాడు. దుండగులు ట్రైన్ కింద పెట్టీ హత్య చేశారని నేను నమ్ముతున్నాను. లోక్ అదాలత్ లో పెట్టీ కేస్ విత్ డ్రా చేయించిన వారు ఇప్పుడు. సతీష్ కుమార్ వస్తున్న సంధర్భంగా హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేశారు అని ఆయన ఆరోపించారు. గతంలో పరిటాల కేసుల్లో ఉన్న సాక్షులను, వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షలను ఇదేవిధంగా హతమార్చారు అని ఆయన అన్నారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్నవారే వైసిపి గుండాలు సతీష్ కుమార్ హత్య చేశారు. ఈ విషయాన్ని నేను ఖండిస్తున్నాను. ప్రభుత్వం సొమెటో కేసు గా తీసుకోవాలి.



ప్రభుత్వం నిగ్గు తేల్చాలి. సిట్టింగ్ జడ్జితో వాస్తవాలను బయటకు తీయాలన్నారు. వందల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలస్ వరకు సంబంధం ఉంది. కాబట్టి ఇందులో ఉన్న ప్రతి ఒక్కరిని వెలికి తీసి తీవ్రంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేసిన చర్మకారుల సేవా సంఘం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూర్ న్యూస్ :** చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినఏపీ చర్మకారుల సేవా సంఘం నాయకులు. ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ కు ఆంధ్ర ప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు లిడ్ క్యాప్ రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసు లెదర్ టెక్నీషియన్ శివారెడ్డి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కబ్జాకు గురి అయిన లెదర్ పార్క్ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 300 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని లిడ్ క్యాప్ సంస్థకు మాదిగ నిరుద్యోగ యువతకు 300 ఉద్యోగాలు ఇవ్వాలని. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో లెదర్ పార్కుల నిర్మించాలని. అన్ని జిల్లాలలో చర్మకారులకు మరియు డప్పు కళాకారులకు ప్రభుత్వము నుండి ఒక్కొక్కరికి రెండు లక్షలు రుణము మంజూరు చేయించాలని అర్జీ ఇవ్వగా స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఎడవల్లి గ్రామంలోనూ మరియు ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో రెండు చోట్ల లెదర్ పార్కుల నిర్మించి లిడ్ క్యాప్ లో ఉద్యోగులను నియమిస్తామని హామీ ఇచ్చినారు. అంతేకాకుండా విజయవాడ ఆటోనగర్ లో నున్న లిడ్ క్యాప్ భూమిని పి పి పి విధానంతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి లిడ్ క్యాప్ భూమిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. లిడ్ క్యాప్ మూతపడుతుందన్న పుకార్లను ఎవరు నమ్మవద్దు. ప్రభుత్వ నిర్వాహణలోనే నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చలకా భాస్కరరావు అంబోజి శ్రీనివాసరావు కొండూరు సుబ్బారావు వడ్డేశ్వరం రాజారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేభాష్యం ప్రవీణ్ కి కృతజ్ఞతలు తెలిపిన గుడిపూడి చినరాజు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్:** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ని మర్యాదపూర్వకంగా కలిశారు చిన్న తరహా పరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చినరాజు సందర్భంగా తన నియామకానికి కృషి చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందించిన చిన్న ఒడుగురు దివాకర్ రెడ్డి.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 14 రిపోర్టర్ సి.రాము :** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం లోని వీఆర్ఏల విశ్రాంతిభవనము పై కప్పు నిర్మాణానికి ఆర్థిక సహాయకంగా 1లక్ష రూపాయలను చిన్నవడుగూరు మండల నాయకుడు దివాకర్ రెడ్డి అందజేశారు.

# మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుక :



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ, మ్యూజికల్ చైర్స్ మరియు రన్నింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహకంగా .. మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలు బహుమతిగా మాగులూరి ఫౌండేషన్ అందజేత. నేటి బాలలు, విద్యార్థులు రేపటి పౌరులు, సమాజ నిర్మాతలు. వారు ఏం చేసినా, నేర్చుకున్నా అది సమాజ నుండి గమనిస్తున్నదే. ప్రపంచీకరణ వలన పలు సాంకేతిక మాధ్యమాల ప్రభావం కూడా వారిపై గణనీయమైన ప్రభావం చూపుతుంది నేడు. అందుకే పెద్దలైన మనం ముందుగా.. నిజాయితీ, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో విద్యార్థులకు, మన కుటుంబాల్లోని పిల్లలకు ఆదర్శంగా నిలుస్తూ వెన్ను తట్టి ప్రోత్సహించటం, దిశా నిర్దేశం చేయటం ప్రతి పౌరుడి సామాజిక భాధ్యత. ఏ ఆలోచనైనా, సందేశమైనా మనం ముందుగా చేతల్లో పాటిద్దాం.. లక్షమందికి ఆదర్శంగా నిలుద్దాం మాగులూరి భాను ప్రకాష

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ మార్కెట్ యార్డ్ పరిధి ఏటుకూరు రోడ్ లో ఉన్న భ్రమరాంభ జిన్నింగ్ మిల్లులో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధరతో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో తాడికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, మండలం టీడీపీ నాయకులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీకి చుక్కెదురు



## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్డులో ఉన్న తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ,పలువురి అర్జీదారుల సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం చేసారు..

## బాల ఆదిత్య విద్యాసంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.





**(క్రైమ్ కౌంటర్ )(నాయక్) (రాజుపాలెం)** మండలం చౌటపాపాయపాలెం గ్రామం బాల ఆదిత్య హైస్కూల్ నందు "బాలల దినోత్సవము" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. బి. సామా నాయక్ హాజరయ్యారు. ముందుగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ పిల్లలను అమితంగా ప్రేమించేవారు, అందుకే ఆయనను 'చాచా నెహ్రూ' అని పిలిచేవారు. భారతదేశంలో బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 14న, మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకుంటారు. ఈ రోజున పిల్లల హక్కులు, విద్య మరియు సంక్షేమంపై వారికి అవగాహన పెంచుతారు. భారతదేశంలో నెహ్రూకి పిల్లల పట్ల ఉన్న ప్రేమకు నివాళిగా ఈ రోజును ఆయన పుట్టినరోజుకి మార్చారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. చివరిగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెదేపా క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం :





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం ధరణికోట జెబి గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవానికి హాజరైన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గంలో నుండి తెలుగుదేశం పార్టీ ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన నాయకులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నియోజకవర్గానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చంద్రబాబుతో మాట్లాడటం జరిగిందని, ఇచ్చిన పదవులు సక్రమంగా నిర్వహించి గ్రామాలలో పార్టీకి మంచి పేరు తీసుకురావాలని రాబోయే ఎన్నికల్లో మరల మనమే గెలవాలని అన్నారు గాలి కబుర్లు చెప్పుకోకుండా పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు తానే స్వయంగా 100 రోజులు ప్రతిరోజు ఒక గ్రామంలో ఉంటానని సమస్యలని తెలుసుకుంటానని చెప్పారు కార్యక్రమాన్ని అమరావతి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా దగ్గరుండి పర్యవేక్షించారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న సాంబశివరెడ్డి వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు

# బాలల హక్కులను కాపాడుదాం గుడ్ షెఫర్డ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూర్ న్యూస్ :** కోసూరు మండలం అందుకురు హైస్కూల్లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి గుడ్ షెఫర్డ్ కోసూరు మండల ఇంచార్జ్ తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సిస్టర్ డియానా విచ్చేసి మాట్లాడుతూ పిల్లల యొక్క జీవితం వాళ్ళ చేతిలోనే ఆధారపడి ఉందని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పిల్లలు హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాలని అన్నారు. మరియు బాగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సందేశం ఇచ్చారు. సమస్త సిబ్బంది బత్తుల బాబు మాట్లాడుతూ బాలలకు ఐక్యరాజ్యసమితి కల్పించిన నాలుగు ముఖ్యమైన బాలల హక్కుల గురించి వివరించారు ఒకటి జీవించే హక్కు రక్షణ పొందే ,హక్కు అభివృద్ధి పొందే హక్కు, భాగస్వామ్య హక్కు, అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మారావు మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థ మా పాఠశాలకు వచ్చి బాలల దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.బాలల హక్కుల వడంబడిక ఆర్టికల్ 28 ప్రకారం పిల్లలకు చదువుకునే హక్కు ఉందన్నారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల గోడపత్రికలను విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కలిసి ఆవిష్కరించారూ ఈ కార్యక్రమంలో పవన్, భ్యుల, బాల బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యువ బీహార్ నిర్మాణాని కై ఎల్జేపీ కి జై కొట్టిన ఓటర్లు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడులో మిఠాయి లు పంపిణి చేసిన లోక్ జనశక్తిపార్టీ(రామ్ విలాస్) జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్.అబ్ కీ బార్ యువ బీహార్ అని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్ చేసిన ఎన్నికల ప్రచారాన్ని నమ్మి ఓటర్లు జై కొట్టారని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాల్లో పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉండటంతో శుక్రవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పలువురికి మిఠాయి పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువకుడు, ఉత్సాహవంతుడు తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ వలే దేశవ్యాప్తంగా బహుజన సమస్యల పై అవగాహనతో పాటు యువ బీహార్ నిర్మాణానికి పాటుపడతాడని ఓటర్లు జై కొట్టిన కొనియడారు. మొత్తం 28 అసెంబ్లీ స్థానాలో పోటీ చేస్తే 22 మంది కి పైగా అభ్యర్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బహుజనులు, పార్టీబలోపేతానికి రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ తన వంతుగా పాటుపడుతున్నారని ఆయన కొనియాడారు. తొలుత కోర్టు సెంటర్లో పలువురు, న్యాయవాదులు, అభిమానులు, ప్రజలకు ఆయన లడ్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్, షేక్. సుభాని, గరటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు, మహాకూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సహానీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటల వరకు వెలువడిన ట్రెండ్స్ ప్రకారం, ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ, ముకేశ్ సహానీకి చెందిన వికాశీల్ ఇన్సాన్ పార్టీ ఒక్క స్థానంలోనూ ఆధిక్యం ప్రదర్శించలేకపోయాయి. ఈ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీ 'ఎక్స్ ఫ్యాక్టర్'గా నిలుస్తుందని చాలామంది భావించారు. గతంలో 2015లో నితీశ్ కుమార్, 2019లో ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత జగన్, 2021లో పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ విజయాల్లో కీలక పాత్ర పోషించిన పీకే.. సొంత రాష్ట్రంలో సొంత పార్టీని గెలిపించుకోలేకపోయారు. ఎగ్జిట్ పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీకి 0 నుంచి 2 సీట్లు వస్తాయని అంచనా వేయగా, ప్రస్తుత ట్రెండ్స్ దానికి తగ్గట్టే ఉన్నాయి. కౌంటింగ్‌కు ముందు ప్రశాంత్ కిశోర్ కూడా తన పార్టీ అద్భుతంగా రాణిస్తుందని లేదా పూర్తిగా విఫలమవుతుందని వ్యాఖ్యానించడం గమనార్హం.మరోవైపు, మహాకూటమి తరఫున డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ఉన్న ముకేశ్ సహానీ పార్టీ వీఐపీ కూడా దారుణంగా విఫలమైంది. ఆ పార్టీ పోటీ చేసిన 15 స్థానాల్లోనూ వెనుకంజలో ఉంది. సహానీ స్వయంగా పోటీ చేయనప్పటికీ, ఆయన సోదరుడు సంతోష్ సహానీ గౌరా గ్రామ్ నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థుల్లో ఎనిమిదో స్థానంలో నిలిచారు. మిథిలాంచల్, సీమాంచల్ ప్రాంతాల్లో మల్లా, సహానీ, నిషద్ వర్గాల ఓట్లను కూడగట్టడంలో కీలక పాత్ర పోషిస్తారని భావించిన సహానీ వైఫల్యం మహాకూటమికి పెద్ద దెబ్బగా మారింది.తాజా ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి 209 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళుతుంగా, మహాకూటమి కేవలం 29 స్థానాలకే పరిమితమైంది. బీహార్‌లో ఈసారి రెండు దశల్లో 66.91 శాతం పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత ఇదే అత్యధికం.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.